

నేటి దర్శిని తెలుగు దిన పత్రికలో ప్రకటనల కోసం సంప్రదించగలరు.
సెల్ : 94920 33365



WWW.NETIDARSHINI.COM

# నేటి దర్శిని

RNI NO: TGTEL/25/A0471

తెలుగు దిన పత్రిక

సత్య శోధనే మా లక్ష్యం...



## రిపోర్టర్లు కావలెను




Contact Number
9059328777



రంగారెడ్డి శుక్రవారం 27-03-2026 సంపుటి: 01 సంచిక : 280 వేల: 2 రూ పేజీలు :08 సంపాదకులు: కట్ట హిమ పావని


Ranga Reddy Friday, 27-03-2026 Volume :01 Issue: 280 Cost: 2 Pages:08 Editor : Katta HimaPavani


## గత ప్రభుత్వం బకాయిలు

# కడుతున్నాం

### ఆరోగ్యశ్రీ కింద 600 కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారు

- ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించాం
- విద్య,వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం
- సిఎంఆర్ఎఫ్ నిధులను దుర్వినియోగం చేశారు
- అన్ని బాగోతాలు బయటపెట్టబోతున్నాం
- అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకానికి రూ.600 కోట్లు బకాయిలు పెట్టి వెళ్తే తాము ప్రతినెలా రూ.89 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించామని అసెంబ్లీ సాక్షిగా తెలిపారు. ఏడో రోజైన గురువారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. ఆరోగ్య శ్రీ కింద ప్రభుత్వాసు పత్రులకు రూ.927 కోట్లు, ప్రైవేట్ ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు చెల్లించామని చెప్పుకొచ్చారు. 27 నెలల్లో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామని ఆయన వివరించారు. పేదలకు అన్యాయం జరుగుతోందని విపక్షాలు అపోహలు

-మిగతా 2 లో



## ఇరాన్‌కు మరోమారు

# ట్రంప్ వార్నింగ్

- ఆలస్యం చేస్తే పరిస్థితులు మారిపోతాయి
- 'ఇరాన్ మిలిటరీ పూర్తిగా నాశనమైంది
- తిరిగి పుంజుకునే అవకాశం లేదు
- త్వరగా ఒప్పందానికి రావాలని హెచ్చరిక

వాషింగ్టన్,

ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి హెచ్చరికలు జారీ చేశారు. ఒప్పందం విషయంలో మరీ ఆలస్యం చేస్తే పరిస్థితులు తీవ్రంగా మారిపోతాయని హెచ్చరించారు. అమెరికాతో ఒప్పందం కోసం ఒకవైపు ప్రయత్నిస్తూనే, బయటకు మరోలా మాట్లాడుతోందని ఇరాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరీ ఆలస్యం కాకముందే సీరియస్‌గా వ్యవహరించడం మంచిదని హితవు పలికారు.'ఇరాన్ మిలిటరీ పూర్తిగా నాశనమైంది. తిరిగి పుంజుకునే అవకాశం లేదు. దీంతో వారు ఒక ఒప్పందం కోసం మమ్మల్ని వేడుకుంటున్నారు. మరోవైపు మా ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని చెబుతున్నారు. వారు చాలా తప్పు చేస్తున్నారు. మరీ ఆలస్యం కాకముందే వారు ఒక నిర్ణయం తీసుకుంటే మంచిది. ఆలస్యమైతే వెనక్కి తిరిగి

-మిగతా 2 లో



## పద్దులపై చర్చలకు

# బదులు గొప్పలా?

- మిషన్ భగీరథ పేరుతో డబ్బు దుబారా
- దీనిపై ఎక్కడికైనా వెళ్లి పరిశీలిద్దామా
- సభలో బిఆర్ఎస్ సభ్యుల తీరుపై మండిపడ్డ భట్టి

హైదరాబాద్,

:బీఆర్ఎస్ శాసనసభ్యులు పద్దులపై చర్చను పక్కనపెట్టి, గత పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వ పాలన గురించి గొప్పలు చెప్పుకోవడమే లక్ష్యంగా మాట్లాడుతున్నారని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క చురకలంటించారు.. ప్రజా సమస్యలపై చర్చించాల్సింది పోయి గత ప్రభుత్వం గొప్పలు చేసిందని చెప్పడానికి ప్రాధాన్యం ఇవ్వడం సిగ్గుచేటన్నారు. అసెంబ్లీలో మహిళా శిశు సంక్షేమం పంచాయతీరాజ్ పద్దులపై జరుగుతున్న చర్చ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. పెళ్లయి బిడ్డ సంకలోకి వచ్చినా కల్యాణ లక్ష్మి చెక్కు అందలేదు' అని ఎమ్మెల్యే సునీత చేసిన వ్యాఖ్యలు వాస్తవమైతే, ఆ ఆలస్యానికి గల కారణాలను ప్రభుత్వం ఖచ్చితంగా పరిశీలిస్తుందన్నారు. సాధారణంగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో ప్రభుత్వం వైపు నుంచి ఎలాంటి

-మిగతా 2 లో



## మిత్రదేశాల జాబితాను

# ప్రకటించిన ఇరాన్..

- ఇండియా, చైనా, రష్యా, పాకిస్తాన్,
- ఇరాక్ దేశాల్ని మిత్ర దేశాలుగా పేర్కొంది.
- ఆ దేశాల నౌకలకే అనుమతి..
- వాటిలో ఇండియా కూడా ఉండటం విశేషం.

న్యూఢిల్లీ

హార్ముజ్ జలసంధి మూసివేయడంతో అనేక దేశాలు ఇబ్బందులు పడుతున్నాయి. దీంతో ఈ జలసంధిని తెరవాలని ఇరాన్‌కు విజ్ఞప్తులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో తమ మిత్రదేశాలకు మాత్రమే ఈ జలసంధి నుంచి నౌకల రవాణాకు అనుమతులు మంజూరు చేస్తామని ఇరాన్ ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా మిత్రదేశాలు, శత్రుదేశాల జాబితాను విడుదల

-మిగతా 2 లో

## నేడు రాష్ట్రాల సీఎంలతో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్

### పశ్చిమాసియా పరిస్థితులపై రాష్ట్రాలకు వివరించే ఛాన్స్



- చమురు భద్రత, సరఫరా మార్గాలపై ప్రధాని ప్రత్యేక నజర్.
- యుద్ధ సంక్షోభం వేళ 'టీమ్ ఇండియా'గా ఐక్యంగా ఉండాలని మోదీ పిలుపు.
- ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల సిఎంలు దూరం
- సమావేశం అనంతరం కీలక నిర్ణయాలు ప్రకటించనున్న ప్రధాని మోదీ

న్యూఢిల్లీ,

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరింత అప్రమత్తమయ్యింది. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ శుక్రవారం వర్చువల్‌గా సమావేశం కానున్నారు. శుక్రవారం సాయంత్రం 6.30గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారితో మాట్లాడనున్న ఆయన.. పశ్చిమాసియాలో పరిస్థితులు,

-మిగతా 2 లో

# వినియోగదారులకు షాక్

- పెట్రో, డీజిల్ ధరలు పెంచి నయారా
- లీటరు పెట్రోల్‌పై రూ.5, డీజిల్‌పై రూ.3 చొప్పున పెంచింది




న్యూఢిల్లీ,

ప్రైవేటురంగ చమురు సంస్థ నయారా ఎనర్జీ వినియోగదారులకు షాకిచ్చింది. పెట్రోల్, డీజిల్ ధరలను పెంచేసింది. లీటరు పెట్రోల్‌పై రూ.5, డీజిల్‌పై రూ.3 చొప్పున పెంచింది. పెరిగిన ధరలు ఇప్పటికే అమల్లోకి వచ్చాయి. ఆయా రాష్ట్రాలు విధించే వ్యాట్ ఆధారంగా ఈ పెంపు వర్తిస్తుంది. కొన్ని రాష్ట్రాల్లో ఈ పెంపు గరిష్ఠంగా రూ.5.30 వరకు ఉంటుంది. దేశవ్యాప్తంగా లక్షకు పైగా పెట్రోల్ పంపులు ఉండగా.. రష్యా చమురు సంస్థ అయిన రాస్‌నెఫ్ట్‌కు చెందిన నయారా ఎనర్జీ 6,967 పెట్రోల్ పంపులను

-మిగతా 2 లో

## కవిత కొత్త పార్టీ

# తెలంగాణ ప్రజా జాగృతి

- నేడు నిజామాబాద్ వేదికగా ప్రకటన
- పార్టీ ఆవిర్భావ వేడుకల తేదీని కూడా అదే వేదిక నుంచి వెల్లడించేందుకు సర్వం సిద్ధమైంది
- రాజకీయ నిర్ణయాలు ప్రకటించే అవకాశం




నిజామాబాద్

తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తూ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తన సొంత రాజకీయ పార్టీని ప్రకటించేందుకు సిద్ధమయ్యారు. తన రాజకీయ ప్రస్థానానికి పునాది వేసిన నిజామాబాద్ వేదికగానే ఈ కీలక నిర్ణయాన్ని వెల్లడించబోతున్నారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిజామాబాద్‌లోని

-మిగతా 2 లో

## బస్సు నదిలో పడి

# 24మంది మృతి



4

## మీ పిల్లలను నరకానికి పంపొద్దు..

- అమెరికా, ఇజ్రాయెల్ దేశాలకు ఇరాన్ వార్నింగ్



4

## ఆరోగ్యశ్రీపై అబద్దాలు

# చెప్పే ప్రయత్నం

### మైక్ కట్ చేయడం ద్వారా నిజాలు దాచారు

- కాంగ్రెస్ వచ్చిన తర్వాతే ఆరోగ్యశ్రీ ఖర్చులు బాగా పెరిగిపోయాయి
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



హైదరాబాద్,

రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి సంబంధించిన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలపై ఎమ్మెల్యే హరీశ్ రావు ఘాటుగా స్పందించారు. అసెంబ్లీ వేదికగా తమ గళాన్ని వినిపించేం దుకు ప్రయత్నించినప్పటికీ, మైక్ ఇవ్వకపోవడంపై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మైకులు కట్‌చేసి తాము చెప్పాలనుకున్న వాస్తవాలను సభ దృష్టికి

-మిగతా 2 లో




## ఇరాన్‌కు మరోమారు ట్రంప్ వార్నింగ్

మొదటి తరువాయి

చూసే ప్రసక్తే లేదు. పరిస్థితులు తీవ్రంగా ఉంటాయి' అని తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ ద్వారా హెచ్చరించారు. అమెరికాతో చర్చల పట్ల ఇరాన్ భిన్నంగా ప్రకటనలు చేస్తోంది . ఘర్షణలు ముగించేందుకు చర్చలు జరిపే ఉద్దేశం ఉద్దేశం తమకు లేదని, అమెరికా ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని ఇరాన్ విదేశాంగ మంత్రి వ్యాఖ్యానించారు. అమెరికాతో చర్చలు జరుగుతున్న సమయంలో పశ్చిమాసియా దేశాలపై ఇరాన్ దాడులకు పాల్పడుతోంది.

## మిత్రదేశాల జాబితాను ప్రకటించిన ఇరాన్..

మొదటి తరువాయి

చేసింది. ప్రధానంగా ఐదు దేశాల్ని మిత్రదేశాలుగా పేర్కొంది. వాటిలో ఇండియా కూడా ఉండటం విశేషం. ఇండియా, చైనా, రష్యా, పాకిస్తాన్, ఇరాక్ దేశాల్ని మిత్ర దేశాలుగా పేర్కొంది. ఈ దేశాలకు చెందిన నౌకల్ని హోర్ముజ్ జలసంధి గుండా అనుమతిస్తామని ఇరాన్ తెలిపింది. ఇప్పటికే రెండు నౌకలు బయల్దేరాయని వెల్లడించింది. అలాగే, బంగ్లాదేశ్ నౌకల్ని కూడా అనుమతిస్తామని చెప్పింది. ఈ దేశాలు ఇప్పటికే తమతో మాట్లాడాయని, తమతో సమన్వయం చేసుకుంటాయని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి అన్నారు. భవిష్యత్తులోనూ ఈ దేశాలకు సహకారం అందిస్తామని, యుద్ధం ముగిసిన తర్వాత కూడా సహాయం కొనసాగుతుందని ఆయన చెప్పారు. మిత్రదేశాలతోపాటు తాము అనుమతించేది లేని శత్రుదేశాల జాబితాను కూడా ఇరాన్ ప్రకటించింది. ఈ జాబితాలో అమెరికా, ఇజ్రాయెల్, యుద్ధంతో సంబంధం ఉన్న కొన్ని గల్ఫ్ దేశాలు, యుద్ధంలో కీలక పాత్ర పోషించిన దేశాలతో సంబంధాలు కలిగి ఉన్న కూటమి దేశాలున్నాయి. ఈ దేశాలకు చెందిన నౌకల్ని అనుమతించబోమని అరాగ్చి స్పష్టం చేశారు. ప్రస్తుతం తమ దేశం యుద్ధం చేస్తోందని, యుద్ధం సమయంలో శత్రుదేశాల నౌకల్ని అనుమతించబోమని, అయితే, ఇతరులకు మాత్రం అనుమతి ఉంటుందన్నారు. మిత్రదేశాల నౌకలు ఈ మార్గం గుండా వెళ్లాలన్నా తగిన నిబంధనలు పాటించాల్సిందే. పూర్తి సమన్వయం తర్వాతే నౌకల్ని అనుమతిస్తారు. ఇప్పటికే కొన్ని నౌకలకు అనుమతి లభించింది. ఈ విధానం సంక్షోభం తర్వాత కూడా కొనసాగుతుంది. మిత్రదేశాలకు ఎప్పటికీ హోర్ముజ్ జలసంధి అందుబాటులో ఉంటుంది. అయితే, ఈ మార్గంలో ప్రయాణించే నౌకలపై ఇకనుంచి టోల్ వసూలు చేస్తామని ఇరాన్ ప్రకటించింది. ఇప్పటికే కొన్ని నౌకలు టోల్ చెల్లించినట్లు సమాచారం.

## వినియోగదారులకు షాక్

మొదటి తరువాయి

ఆపరేట్ చేస్తోంది. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు పెరిగిన నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ ధరలను సవరించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. మరో ప్రముఖ ప్రైవేటురంగ చమురు సంస్థ రిలయన్స్-బీపీ మాత్రం పెట్రోల్, డీజిల్ ధరల్లో ఎలాంటి మార్పు చేయలేదు. దేశవ్యాప్తంగా 2,185 ఔట్‌లెట్లను జియో-బీపీ నిర్వహిస్తోంది. సుమారు 90 శాతం మార్కెట్ వాటా కలిగిన ప్రభుత్వరంగ చమురు కంపెనీలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ , బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ మాత్రం సాధారణ పెట్రోల్, డీజల్ ధరల్లో ఎలాంటి మార్పు చేయలేదు. ప్రీమియం పెట్రోల్ ధరను మాత్రం రూ.2.30 మేరకు ఇటీవల సవరించాయి. ఇండస్ట్రియల్ డీజిల్‌ను లీటరుకు రూ.22 చొప్పున పెంచాయి.

## కవిత కొత్త పార్టీ తెలంగాణ ప్రజా జాగృతి

మొదటి తరువాయి

జాగృతి కార్యాలయంలో నిర్వహించే అధికారిక సమావేశంలో 'తెలంగాణ ప్రజా జాగృతి' పేరుతో కొత్త పార్టీని ఆమె ప్రకటించనున్నారు. పార్టీ ఆవిర్భావ వేడుకల తేదీని కూడా అదే వేదిక నుంచి వెల్లడించేందుకు సర్వం సిద్ధమైంది. రాబోయే నెలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో పార్టీ జెండా, అజెండా , పార్టీ గుర్తును ప్రజల ముందుకు తీసుకురావాలని కవిత భావిస్తున్నారు. ఈ పార్టీ ఆవిర్భావ వేడుకల్లో పెద్ద ఎత్తున చేరికలు ఉండేలా ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశారు. కేవలం పార్టీ ప్రకటనకే పరిమితం కాకుండా, కవిత రాబోయే ఎన్నికల్లో ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారనే అంశంపై కూడా ఈ సమావేశంలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. గతంలో నిజామాబాద్ ఎంపీగా ఐదేళ్ల పాటు పనిచేసిన అనుభవం ఉండటంతో, అదే పార్లమెంట్ పరిధిలోని బోధన్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆమె బరిలోకి దిగుతారని రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. కవిత ఈ కొత్త ప్రస్థానాన్ని ప్రారంభించాలని నిర్ణయించుకోవడంతో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలలో ఒక్కసారిగా గుబులు మొదలైంది. ముఖ్యంగా బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ వంటి నేతలు కవిత నిర్ణయంతో ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది. కవిత వెంట ఎంతమంది కీలక నేతలు నడుస్తారు, ఎంతమంది మాజీ ఎమ్మెల్యేలు ఆమె పార్టీలో చేరతారనేది ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తెలంగాణలో మూడో ప్రత్యామ్నాయంగా ఎదిగే లక్ష్యంతో వస్తున్న ఈ కొత్త పార్టీ, భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయ సమీకరణాలను ఏ విధంగా మారుస్తుందో వేచి చూడాలి.

## ఆరోగ్యశ్రీపై అబద్ధాలు చెప్పే ప్రయత్నం

మొదటి తరువాయి

తీసుకురాకుండా ప్రభుత్వం అడ్డుపడు తోందన్నారు. హరీశ్ రావు మాట్లాడుతూ.. 'ఆరోగ్యశ్రీ ఖర్చుల పెంపుపై ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోంది. 2014 జూన్ 2 నాటికి ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.32 కోట్లు ఖర్చయ్యేవి. 2023 నాటికి ఇది రూ.68 కోట్లకు చేరుకుంది. కానీ.. ప్రభుత్వం రూ.89 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెబుతోంది. జనాభా పెరుగుదల, వైద్య ఖర్చుల పెరుగుదల దృష్ట్యా ఈ పెంపు సహజం, ఇందులో కాంగ్రెస్ కొత్తగా సాధించిన ఘనతేమీ లేదు. కాంగ్రెస్ వచ్చిన తర్వాతే ఆరోగ్యశ్రీ ఖర్చులు బాగా పెరిగిపోయాయి. గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసి, పనులు చేపట్టిన ఆసుపత్రుల నిర్మాణానికి ప్రస్తుత ప్రభుత్వం జాప్యం చేస్తోంది. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ఉంటే ఆ ఆస్పత్రులన్నీ పూర్తై ప్రజలకు మెరుగైన సేవలు అందేవి. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు మరింత అండగా నిలవాలనే ఉద్దేశంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్సైజ్ అదాయంలో వాటాను పెంచి నిధులను సమకూర్చింది' అని అన్నారు.

-------

# గత ప్రభుత్వం బకాయిలు కడుతున్నాం

మొదటి తరువాయి

సృష్టిస్తున్నాయని.. బీఆర్ఎస్ గత ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎలా దుర్వినియోగం చేశారో అందరికీ తెలుసంటూ విమర్శించారు. ఎవరి పీఏలు సీఎం రిలీఫ్ ఫండ్ కాజేశారో కూడా తెలుసంటూ చురకలు అంటించారు. గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ నిధులను కొందరు తమ సొంత ఖాతాల్లో వేసుకున్నారని, దీనిపై విచారణ జరుగుతోందన్నారు. త్వరలోనే అన్నీ బయటకు వస్తాయని హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చాక 27 నెలల్లో రూ.2,046 కోట్ల సీఎంఆర్ఎఫ్ కింద ఇచ్చామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అప్పుల భారాన్ని తమకు వారసత్వంగా ఇచ్చిందని, ఆ బకాయిలను తామే చెల్లిస్తున్నామని రేవంత్ రెడ్డి చెప్పారు. బీఆర్ఎస్ గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.52 కోట్లు ఖర్చు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నెలకి రూ.89 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. ఆరోగ్య శ్రీ ఇవ్వకపోవడం వల్ల చికిత్స చేయట్లేదు అనేది అపోహ మాత్రమే అన్నారు. ఇన్ని ఇబ్బందుల్లో కూడా ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. విద్యా, వైద్యం విషయంలో కోతలు ఉండవని సీఎం రేవంత్ మరోసారి తేల్చి



చెప్పారు. కోతలు పెట్టాల్సి వస్తే వేరే కోతలు పెడతామని అన్నారు. టీచింగ్ కాలేజీల నిర్వహణ గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని, ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకు వస్తున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు. విద్య, పేదల వైద్యం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యాంశాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వైద్యానికి నిధులు కేటాయించి రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో రూ.2,046 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని చెప్పారు. గతంలో ఈ చెక్కుల విషయంలో అవినీతి జరిగిందన్నారు. 27 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామన్నారు. టీచింగ్ కాలేజీలకు రోగులు వెళ్లడం లేదని సీఎం అన్నారు. ఈ కాలేజీల నిర్వహణను గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని చెప్పారు. ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకొచ్చామని వివరించారు. విదేశాల్లో నిపుణులైన వైద్యుల సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. గోషామహల్‌లో 30 ఎకరాల్లో రూ.3వేల కోట్లతో ఉస్మానియా ఆస్పత్రి నిర్మిస్తున్నామన్నారు. ఆ పనులు వేగంగా జరిగేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తామన్నారు.

# పద్దులపై చర్చలకు బదులు గొప్పలా?

మొదటి తరువాయి

జాప్యం జరగడం లేదు. ఒకవేళ ఎక్కడైనా ఆలస్యం జరిగితే అది ఎమ్మెల్యే సంతకం లేకపోవడం వల్లో, దరఖాస్తు చేయడంలో జాప్యం వల్లో లేదా సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్లో జరిగి ఉండవచ్చు. దీనిపై పూర్తి వివరాలను సభ ముందు ఉంచుతాం అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ప్రజలకు నీళ్లు ఇవ్వడం కోసం తెచ్చిందా? లేక పైపుల కంపెనీల ప్రయోజనం కోసం తెచ్చిందా అని అన్నారు. ఈ పథకం కోసం దాదాపు రూ. 40 వేల కోట్లకు పైగా నిధులు ఖర్చు చేసి, లక్షా 23 వేల కిలోమీటర్ల మేర పైపులు వేశామని లెక్కలు చెప్పారు. కానీ ఎక్కడో దూరం నుంచి నీళ్లు తెచ్చి, ఫిల్టర్ చేసి పంపిణీ చేసే విధానం క్షేత్రస్థాయిలో ఎక్కడా సక్రమంగా అమలు కాలేదన్నారు. తెలంగాణలోని ఏ జిల్లాలో కూడా మిషన్ భగీరథ సక్రమంగా పనిచేయడం లేదు. ఎక్కడ చూసినా పైపుల లీకేజీలు, పగిలిన పైపులతో నీరు వృథా అవుతోంది కానీ ప్రజలకు మాత్రం అందడం లేదన్నారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల నుంచి ఎర్రుపాలెం వరకు వేసిన పైప్‌లైన్ ద్వారా సరిగ్గా నీరు అందిన పరిస్థితి లేదు. కేవలం లీకేజీలు, మరమ్మతులతోనే కాలం గడుస్తోంది. కొత్త పథకం పేరుతో స్థానిక నీటి వనరులను నిర్లక్ష్యం చేయడమే కాకుండా, అప్పటికే పనిచేస్తున్న పాత నీటి పథకాలకు తాళాలు వేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని మండిపడ్డారు. మిషన్ భగీరథ పనితీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సిద్ధమైతే ఒక కమిటీ వేద్దాం. ఊరూరా తిరిగి నీటి పంపిణీ ఎలా జరుగుతుందో, క్షేత్రస్థాయి వాస్తవాలు ఏంటో ప్రత్యక్షంగా పరిశీలిద్దాం అన్నారు. ప్రతిపక్ష నేతలు సభను, ముఖ్యమంత్రిని మరియు మంత్రులను గౌరవించి మాట్లాడాలి. సభా మర్యాదలను పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించడం అవసరం అని గుర్తు చేశారు.

# నేడు రాష్ట్రాల సీఎంలతో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్

మొదటి తరువాయి

భారత్ అనుసరిస్తున్న విధానాలను వివరించనున్నట్లు సమాచారం. అదేవిధంగా ఆయా రాష్ట్రాల సన్నద్ధత, సహకారంపై చర్చించనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాత్రం ఈ సమావేశానికి దూరంగా ఉండనున్నట్లు తెలిసింది. అయితే, ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో కేబినెట్ సెక్రటరీ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ప్రధాని-సీఎంల వీడియో కాన్ఫరెన్స్‌లో తీసుకున్న వివరాలను సీఎస్‌లకు వెల్లడించి.. ఆయా రాష్ట్రాల్లో అమలు చేసేలా కేబినెట్ సెక్రటరీ సూచించనున్నట్లు సమాచారం. ఇటీవల పార్లమెంటు ఉభయసభల్లో మాట్లాడిన ప్రధాని మోదీ.. యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్లిష్ట పరిస్థితులు దీర్ఘకాలం కొనసాగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇది పరీక్షా సమయమేనని తెలిపారు. సంక్షోభం నుంచి బయటపడటంలో రాష్ట్రాలన్నీ కేంద్రంతో కలిసి టీమ్ ఇండియాలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ప్రజలు సిద్ధమై ఉండాలని కోరారు. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశానికి సిద్ధమవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశంలో పశ్చిమాసియా యుద్ధం కారణంగా తలెత్తిన సంక్షోభంపై కీలక సూచనలు చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దేశంలో చమురు, గ్యాస్‌పై విపరీతంగా వదంతులు వ్యాపిస్తున్నాయి. మధ్యప్రాచ్యం యుద్ధం కొనసాగితే.. ఎదురయ్యే ఇబ్బందులను ఎలా ఎదుర్కోవాలన్న దానిపై మోడీ దిశానిర్దేశర చేయనున్నారు. గత నెల 28 నుంచి పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతోంది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేశాయి. ఈ ఘటనలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా లీ ఖమేనీ హతమయ్యాడు. దీంతో ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది. గల్ఫ్ దేశాల్లోని ఇంధన, గ్యాస్ క్షేత్రాలపై క్షిపణులతో విరుచుకుపడింది. అంతేకాకుండా హోర్ముజ్ జలసంధిని కూడా మూసేసింది. దీంతో ప్రపంచ దేశాల్లో చమురు, గ్యాస్ కష్టాలు తీవ్ర స్థాయికి చేరాయి. ఇప్పటికే ఆయా దేశాల్లో అత్యవసర పరిస్థితులు అమలు అవుతున్నాయి. అలాగే భారత్‌లో కూడా కరోనా కాలం నాటి లాక్‌డౌన్ పరిస్థితులు వస్తాయంటూ పుకార్లు వ్యాప్తి చెందుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.



# ఒక్క ఓటు తేడాతో గెలిచిన జగన్మోహన్ రెడ్డి

- షాద్ నగర్ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా బి. జగన్మోహన్ రెడ్డి
- ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసమూర్తి
- ముగిసిన షాద్ నగర్ బార్ అసోసియేషన్ ఎలక్షన్



**షాద్ నగర్, మార్చి26 (నేటి దర్శిని ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా బి. జగన్మోహన్ రెడ్డి గెలుపొందారు. ఎన్నికల్లో ఆయన కేవలం ఒకే ఒక్క ఓటుతో విజయం సాధించడం విశేషం. తన సమీప అభ్యర్థి మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్వ వేణుగోపాలరావు ఒక ఓటుతో ఓటమి చెందారు. గురువారం జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికలకు అధికారిగా మర్రి శంకరయ్య వ్యవహారించారు. అధ్యక్ష స్థానానికి మొత్తం నలుగురు పోటీపడ్డారు. జగన్మోహన్ రెడ్డికి 67 ఓట్లు రాగా, రెండవ స్థానంలో నర్వ వేణుగోపాలరావు 66 ఓట్లు వచ్చాయి. దానక్క సంగమేశ్వర్ కు 23 ఓట్లు పోలయ్యాయి. సీనియర్ న్యాయవాది రజాక్ హుస్సేన్ కు కేవలం 5 ఓట్లు పోలయ్యాయి. ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసమూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోశాధికారిగా రహీముద్దీన్ కు 108 ఓట్లు లభించాయి. అదేవిధంగా గేమ్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా డి శంకర్ 102 ఓట్లు లభించాయి..




# పెండింగ్ కేసులు వేగవంతమైన పరిష్కారం పై దృష్టి

- మహబూబ్ నగర్ ఎస్పీ డి.జానకి, ఐపీఎస్

**మిడ్జిల్, మార్చి 26, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):** మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ గురువారం మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని అన్ని పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న గ్రేవ్, నాన్-గ్రేవ్ కేసులు, మిస్సింగ్ కేసులు, ఎన్‌బీడబ్ల్యూ (చీదీఔ), ఎస్సీ/ఎస్టీ కేసుల పురోగతిని సమగ్రంగా సమీక్షించారు. ప్రతి కేసు స్థితిగతులను పరిశీలించి పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కేసుల దర్యాప్తులో వేగం పెంచడంతో పాటు నాణ్యతకు కూడా




ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రతి కేసును పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారణ చేసి త్వరగా పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని పేర్కొన్నారు. ముఖ్యంగా సున్నితమైన ఎస్సీ/ఎస్టీ కేసుల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. నేరాల నివారణలో భాగంగా ప్రతిరోజూ వాహన తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే



వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాంగ్ రూట్‌లో వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసి రోడ్డు భద్రతను కాపాడాలని ఎస్హెచ్‌వోలకు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధుల్లో నేరాల నియంత్రణ కోసం రాత్రిపూట క్రమం తప్పకుండా పెట్రోలింగ్ నిర్వహించాలని, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై నిఘా ఉంచాలని ఆదేశించారు. డయల్-100 కాల్స్‌కు వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి త్వరగా చేరుకోవాలని, బాధితుల సమస్యలను ఓపికగా విని వారికి అండగా నిలవాలని సూచించారు. ప్రజల విశ్వాసం పెంపొందించే విధంగా పోలీసులు విధులు నిర్వహించాలని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (చీదీ) రత్నం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణా రెడ్డి, వర్టికల్ డీఎస్పీ బాలాజీ, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నర్వ మండల ప్రజలకు పట్టణ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు...

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి



బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.బంగ్లా లక్ష్మికాంత్ రెడ్డి

**మిడ్జిల్ , మార్చి26,(నేటి దర్శిని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా);** శ్రీరామనవమి పండగను పురస్కరించుకొని నర్వ మండల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి మాట్లాడుతూ.... ధర్మానికి ప్రతిరూపం ఆదర్శ పురుషుడు అయిన శ్రీరామచంద్రుని శ్రీరామనవమి అంటేనే మనందరికీ ఎంతో పవిత్రమైన రోజు, రామరాజ్యం అంటేనే సంక్షేమ పాలనకు నిదర్శనం అనగారిన వర్గాల పట్ల శ్రీరాముడు చూపిన ప్రేమాభిమానాలు మనందరికీ స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం మన సంస్కృతిలో భాగం, సీతారాముల కళ్యాణ మహోత్సవం లోక కళ్యాణానికి దారితీస్తుందని, ఆ దైవ ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. సమాజంలో శాంతి సౌభ్రాత్రుత్వం వర్ధిల్లాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని శ్రీరామచంద్రుని వేడుకుంటున్నట్లు బంగ్లా లక్ష్మికాంత్ రెడ్డి అన్నారు.

# రాష్ట్ర ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు

- తెలిపిన బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి




**మిడ్జిల్, మార్చి 26, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):** రాష్ట్ర ప్రజలకు బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలంతా శ్రీరామ నవమిని భక్తి,శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. నవమి రోజున ప్రతి ఏటా వైభవోపేతంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించుకుంటారని అన్నారు. లోక కళ్యాణం కోసం ఎన్నోత్యాగాలను కోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనదని, రాబోయే తరాలకు ఆదర్శనీయమైనదని ఆయన తెలిపారు. సీతారాముల ఆశీస్సులు ప్రజలకు ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవనం సాగించేలా దీవించాలని సీతారామచంద్రమూర్తులను ప్రార్థించనున్నట్టు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రజలంతా సుఖ,సంతోషాలతో శ్రీరామనవమి జరుపుకోవాలని కోరారు.



## సంపాదకీయం

# మతం మారితే హక్కులు మాయమా?




భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం, గౌరవప్రద జీవన హక్కులకు హామీనిస్తుంది. శతాబ్దాలుగా సామాజికంగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడం కూడా అందులో భాగమే. కులవివక్ష, అంటరానితనం, ఆర్థిక వెనుకబాటు వంటివి దృష్టిలో పెట్టుకున్నప్పుడు ఈ హక్కులు ఒక లక్ష్యంతో రూపుదిద్దుకున్నవి అయితే, మతం మార్పిడి చేసుకున్న వ్యక్తికి షెడ్యూల్ కులాల హక్కులు వర్తించవని భారత అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయం వ్యక్తం చేయడం ఇప్పుడు అనేక సందేహాలకు తావిస్తోంది. ఓ కేసు సందర్భంగా చెప్పిన ఈ మాట మత మార్పిడి తర్వాత షె డ్యూల్ కుల హక్కులపై అనేక సందేహాలను లేవనెత్తింది. ఇది తుది తీర్పు కాకపోయినప్పటికీ సామాజిక న్యాయం దిశలో కీలకమైన ప్రశ్నలకు ముందుకుతెచ్చింది. అసలు రిజర్వేషన్లకు మతానికి సంబంధం ఉందా? లేదంటే అది సామాజిక వాస్తవాల ఆధారానికి ప్రతిబింబమా? ఇదీ ఇప్పుడు జరుగుతున్న చర్చ. రాజ్యాంగం ఇచ్చిన హక్కులు వ్యక్తి జీవన పరిస్థితులను మెరుగుపరచ డానికి ఉపయోగపడాలి కానీ, వాటిని పరిమితం చేయడానికి కాదు. సుప్రీంకోర్టు ఏ ఆలోచనతో మాట్లాడినా రిజర్వేషన్లను మతంతో అనుసంధానిం చడం సరైంది కాదనేది న్యాయ నిపుణుల భావన. దేశంలో అట్టడుగు నుంచి మొదలుకుంటే అగ్రస్థాయి వరకు కులవివక్ష ఏదో ఓ రూపంలో చాపకింద నీరులా కొనసాగుతున్న మాట వాస్తవం. ఒక వ్యక్తి క్రైస్తవ మతానికి మారినంత మాత్రాన అతను ఎదుర్కొనే సామా జిక వాస్తవాలు వెంటనే సమసిపోవు. దీన్ని కోర్టు గుర్తించకపోవడం అనడం కంటే, ఒక అభిప్రాయాన్ని వెల్లడి చేయడం రిజర్వేషన్లను పక్కనపెడుతున్నారనే భావనకు అవకాశం కల్పిస్తుంది. షెడ్యూల్ కులాల రిజర్వేషన్లు భారత రాజ్యాంగంలోని సమానత్వ సూత్రాలపై ఆధారపడి ఉన్నాయి. తరాలుగా వెనుకబాటుతానికి గురైనవారికి అండగా నిలిచాయి. ఇది కేవలం న్యాయపరమైన సమస్యకాదు, సామాజిక అంతరాల అంశం. ఒకే కులానికి చెందిన ఇద్దరిలో ఒకరు మతం మార్చుకున్నారని హక్కులు నిరాకరించడం సమానత్వానికి పూర్తి విరుద్ధమవుతుంది. ఇంకా చెప్పాల్సి వస్తే మత స్వేచ్ఛ రాజ్యాంగం ఇచ్చిన హక్కు. వ్యక్తి తన విశ్వాసాన్ని ఎంచుకునే స్వేచ్ఛను రక్షిస్తుంది. ఇప్పుడు మతం మారితే హక్కులు కోల్పోతామన్న భావన వస్తే పరోక్షంగా అతని స్వేచ్ఛను కూడా పరిమితం చేసినట్టే. అందుకే ఇలాంటి అంశాల్లో విస్తృతంగా, రాజ్యాంగపరమైన అంశాలన్నీ పరిశీలించి నిర్ధారణకు రావాలే కానీ, అభిప్రాయాల ద్వారా సామాజిక నిర్ణయాలను నిర్ణయించడం భావ్యం కాదు.హిందూ సామాజిక వ్యవస్థలోనే కుల వ్యవస్థ ఉనికిలో ఉందని, క్రైస్తవ మతంలోకి మారిన తర్వాత కులగుర్తింపు వర్తించదనే న్యాయస్థానం భావనగా ఉంది. ఇది ఏ రకంగా చూసినా వాస్తవ పరిస్థితులకు పోలదు. ఎందుకంటే, భారత సమాజంలో కులం అనేది కేవలం మతానికే పరిమితం కాదు, అది అడుగడుగునా వేళ్లూనుకుని ఉన్న మర్రిచెట్టు. గ్రామీణ ప్రాంతాల్లోనూ, పట్టణాల్లోనూ, మతం మారిన వ్యక్తిపై ఉన్న కులముద్ర తొలగిపోదు. అయితే, వివక్ష రూపం మారవచ్చు, కానీ అంతరించదు. అధ్యయనాలు, కమిషన్లు కూడా ఈ విషయాలనే స్పష్టంగా చెప్పాయి. క్రైస్తవం లేదా ఇస్లాం మతంలోకి మారిన దళితులు కూడా సామాజికంగా అదే స్థితిలో కొనసాగుతారని, వారి జీవన పరిస్థితుల్లో పెద్దగా మార్పులేమీ ఉండవని పలు నివేదికలు పేర్కొన్నాయి. రిజర్వేషన్ల వ్యవస్థను రూపొందించినప్పుడు రాజ్యాంగ నిర్మాతలు ప్రధానంగా చెప్పిన విషయం –కుల ఆధారిత అణచివేతను రూపుమాపడం. ఇది కేవలం ఆర్థిక వెనుకబాటునే కాదు, సామాజికంగా వెనుకబడిన వర్గాల జీవితాలను సమానస్థాయికి తీసుకురావాలనే ప్రయత్నంఅది రక్షణ అనడం కన్నా హక్కుగా గుర్తించడం అవసరం. న్యాయస్థానం ఇదే అభిప్రాయంతో ఉంటే గనుక అది అనేక వర్గాలపై ప్రభావం చూపడం ఖాయం. ముఖ్యంగా అణగారిన వర్గాల్లో విభజనకు దారితీస్తుంది. దళితుల ఐక్యతను బలహీనపరుస్తుంది. మతం ఆధారంగా వారి హక్కులను వేరుచేయడం సామూహిక శక్తిని తగ్గిస్తుంది. మొత్తంగా ఇది సామాజిక న్యాయపోరాటాన్నే ప్రశ్నార్థకం చేస్తుంది. ఇది అమలైతే భవిష్యత్తులో ఇతర వర్గాల హక్కులపై ఇలాంటి ప్రమాణాలు అమలు చేసే అవకాశం ఉంటుంది. ఒకసారి మతాన్ని ప్రాతిపదికగా తీసుకుంటే అది మరిన్ని హక్కులను పరిమితం చేస్తుంది. అందుకే ఇలాంటి కీలక విషయాలను ఒక నిర్దిష్ట కేసు పరిశీలన ఆధారంగా నిర్ణయానికి రావడం సరైంది కాదనే భావన అన్ని వర్గాల నుంచి వస్తోంది. దీనిపై సమగ్రంగా విచారణ జరిపి, సామాజిక వాస్తవాలను పరిగణలోకి తీసుకోవాలి. సమా జంలో నిజమైన సమానత్వం సాధించాలంటే, రిజర్వేషన్లను మతంతో ముడిపెట్టకుండా క్షేత్రస్థాయి పరిస్థితులతో అనుసంధానించాలి.

# మీ పిల్లలను నరకానికి పంపొద్దు..

### అమెరికా, ఇజ్రాయెల్ దేశాలకు ఇరాన్ వార్నింగ్



**మార్చి 26 నేటి దర్శిని,**
పశ్చిమాసియా లో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అమెరికా, ఇజ్రాయెల్ దేశాలకు ఇరాన్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. ఇరాన్ పై భూతల దాడికి ప్రయత్నిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని 'ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ తీవ్ర హెచ్చరిక చేసింది. 'మీ పిల్లలను, సైనికులను ఇరాన్ గడ్డ మీదికి పంపి వారిని బలి చేయవద్దు' అని అత్యంత కఠినమైన వ్యాఖ్యలు చేసింది.ఇరాన్ సరిహద్దుల వద్ద అమెరికా, ఇజ్రాయెల్ దళాలు భూతల దాడులకు సిద్ధమవుతున్నాయంటూ వినపడుతున్న వార్తల నేపథ్యంలో ఐఆర్‌జీసీ ఈ హెచ్చరికలు చేసింది. తమ దేశంలోకి అడుగుపెట్టే ఏ శత్రు సైనికుడు కూడా ప్రాణాలతో తిరిగి బయటికి వెళ్లలేదని స్పష్టంచేసింది. దేశ రక్షణ కోసం లక్షలాది మంది సైనికులు, అత్యాధునిక క్షిపణులు సర్వసన్నద్ధంగా ఉన్నాయని ఇరాన్ ప్రకటించింది.తమను తాము రక్షించుకోవడమే కాకుండా శత్రువుల స్థావరాలపై ఎదురుదాడి చేసే సామర్థ్యం కూడా తమకు ఉందని ఇరాన్ పేర్కొన్నది. ఒకవేళ యుద్ధం ప్రారంభమైతే అది కేవలం ఇరాన్‌కే పరిమితం కాదని, మొత్తం పశ్చిమాసియాకు వ్యాపిస్తుందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ఇరాన్ తన శత్రు దేశాల ప్రజలలో భయాందోళనలు సృష్టించేందుకు మానసిక యుద్ధానికి తెరలేపినట్లు అనిపిస్తోంది.'యుద్ధానికి మీ పిల్లలను పంపి అనవసరంగా చంపించవద్దు.. వారిని నరకానికి పంపిచవద్దు' అనే నినాదాన్ని ఇరాన్ సైన్యం విస్తృతంగా ప్రచారంలోకి తెస్తున్నది. మా దేశంలో అడుగుపెడితే చంపేస్తామంటూ మానసికంగా ఇజ్రాయెల్ ప్రజలను భయంలోకి నెడుతోంది. ఈ పరిణామాలతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరోసారి పెరిగాయి.

# బస్సు నదిలో పడి 24మంది మృతి



**ఢాకా మార్చి 26 నేటి దర్శిని,**
బంగ్లాదేశ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఫెర్రీ ఎక్కేందుకు ప్రయత్నిస్తున్న బస్సు నదిలో పడిపోవడంతో 24 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురు గల్లంతైనట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదం రాజ్‌బారి జిల్లాలోని దౌలాడియా టెర్మినల్ వద్ద బుధవారం సాయంత్రం సుమారు 5.15 గంటల ప్రాంతంలో జరిగింది. బస్సు పద్మానదిలో పడిపోయినట్లు వెల్లడించారు. దీనికి సంభవించిన వీడియోలు సోషల్ మీడియాలో షేర్ చేశారు. రక్షణ చర్యల్లో భాగంగా రెస్క్యూ బృందాలు క్రేన్‌ల సహాయంతో బస్సును బయటకు తీశాయి. బస్సులోపల 14 మృతదేహాలు లభించగా, డైవర్లు మరో ఇద్దరు మహిళల మృతదేహాలను గుర్తించారు. దాదాపు ఆరు గంటల శ్రమ అనంతరం బస్సును బయటకు తీశారు. ప్రమాద సమయంలో 11 మంది ప్రయాణికులు ఈదుకుంటూ సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నట్లు పోలీసులు తెలిపారు. సైన్యం, పోలీసులతో కలిసి అగ్నిమాపక సిబ్బంది, కోస్ట్‌గార్డ్ డైవర్లు గల్లంతైన వారి కోసం గాలింపు కొనసాగిస్తున్నారు. ఈ బస్సు ఢాకాకు వెళ్తుండగా, అందులో పిల్లలతో సహా సుమారు 40 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. వారిలో చాలామంది ఈద్ సెలవుల అనంతరం తిరిగి వస్తున్న వారేనని అధికారులు తెలిపారు. ప్రధానమంత్రి తారిఖ్ రెహమాన్ ఘటనపై ఆరా తీసి, సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రమాదంపై పూర్తి స్థాయి విచారణకు కూడా ఆదేశాలు జారీ చేశారు.ఫెర్రీ ఎక్కుతుండగా మరో చిన్న యుటిలిటీ ఫెర్రీని ఢీకొట్టడంతో బస్సు అదుపుతప్పి నదిలో పడిపోయిందని టెర్మినల్ సూపర్‌వైజర్ తెలిపారు. ప్రయాణికులలో పలువురు ఒకే కుటుంబానికి చెందినవారని సమాచారం.

# 25.86% తగ్గిన ఎన్ఆర్ఐ డిపాజిట్లు



**న్యూఢిల్లీ మార్చి 26 నేటి దర్శిని,**
భారత్ నుంచి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వేగంగా తరలిపోతుండగా.. మరోవైపు ప్రవాస భారతీయులు (ఎన్ఆర్ఐ) డిపాజిట్లు భారీగా క్షీణించాయి. ఇటీవల కాలంలో ఎన్ఆర్ఐలు చేసే డిపాజిట్లలో భారీ తగ్గుదల నమోదైందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) గణాంకాలు వెల్లడించాయి. కేంద్ర బ్యాంక్ రిపోర్ట్ ప్రకారం.. 2025 ఏప్రిల్ నుండి 2026 జనవరి మధ్య కాలంలో ఎన్ఆర్ఐ డిపాజిట్ పథకాల్లోకి వచ్చిన పెట్టుబడులు 25.86 శాతం క్షీణించి 10.61 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ఇంతక్రితం ఏడాది ఇదే సమయంలో ఈ పెట్టుబడులు 14.31 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. జనవరి 2026 నాటికి ఎన్ఆర్ఐ మొత్తం బకాయి (అవుట్‌స్టాండింగ్) ఉన్న డిపాజిట్లు 165.78 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇవి అంతకుముందు నెల డిసెంబర్ 2025లో ఉన్న 169.27 బిలియన్ డాలర్ల కంటే తక్కువ. ముఖ్యంగా విదేశీ కరెన్సీ నాన్ రెసిడెంట్ (ఎఫ్‌సిఎన్ఆర్–బి) డిపాజిట్ల ప్రవాహంలో భారీ వ్యత్యాసం కనిపించింది. ఈ డిపాజిట్లు గత ఏడాది ఏప్రిల్ -- జనవరి కాలంలో 7.02 బిలియన్ డాలర్లుగా ఉండగా.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఏకంగా 0.94 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. ప్రస్తుతం ఎన్ఆర్ఐ డిపాజిట్ పథకాల్లో ఎఫ్‌సిఎన్ఆర్, ఎన్ఆర్ఇ, ఎన్ఆర్ఓ డిపాజిట్లు ప్రధాన భాగాలుగా ఉన్నాయి.



## శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ కే.అనిత శ్రీనివాస్ రెడ్డి...



**ఆమనగల్, మార్చి26(నేటి దర్శిని ప్రతినిధి):** శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని ఆమనగల్ మున్సిపాలిటీ పట్టణ ప్రజలకు 10వ వార్డ్ కౌన్సిలర్ కోగూరి అనిత శ్రీనివాస్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీరాముని చరితం ఆచరణీయకం ఆదర్శం అని, రామరాజ్యం అంటేనే సంక్షేమ పాలనకు నిదర్శనం అని, శ్రీరామనవమి వేడుకలను అందరూ సుఖసంతోషాలతోని ఆనందంగా జరుపుకోవాలని కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

## మిడ్జిల్ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన వార్డు మెంబర్ బరిగెల రమేష్



బరిగెల.రమేష్ వార్డు మెంబర్ సభ్యుడు

**మిడ్జిల్, మార్చి 26 (నేటి దర్శిని ప్రతినిధి):** మిడ్జిల్ గ్రామానికి చెందిన 1వ వార్డు మెంబర్ బరిగెల రమేష్ గ్రామ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తోటి వార్డు సభ్యులకు కూడా ఆయన అభినందనలు తెలియజేశారు.గ్రామ ప్రజలందరూ శ్రీరామనవమి పర్వదినాన్ని భక్తి, శ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం నవమి సందర్భంగా వైభవంగా నిర్వహించే శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. లోకకళ్యాణం కోసం ఎన్నో త్యాగాలు చేసిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమై, రాబోయే తరాలకు ఆదర్శంగా నిలుస్తుందని రమేష్ పేర్కొన్నారు. సీతారాముల ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. శ్రీరామనవమిని అందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆయన గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.

## చిల్వేర్ గ్రామప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు

● గ్రామ సర్పంచ్ బోల్గం. నాగరాజుగౌడ్



చిల్వేర్ గ్రామ సర్పంచ్.బోల్గం నాగరాజ్ గౌడ్

**మిడ్జిల్, మార్చి 26, (నేటి దర్శిని ప్రతినిధి):** మిడ్జిల్ మండలంలోని చిల్వేర్ గ్రామప్రజలకు గ్రామ ఉపసర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు, వార్డు నెంబర్లకు, మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ కార్యకర్తలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో ప్రజలంతా శ్రీరామ నవమిని భక్తి,శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. నవమి రోజున ప్రతి ఏటా వైభవోపేతంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించుకుంటారని అన్నారు. లోక కళ్యాణం కోసం ఎన్నోత్యాగాలను కోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనదని,రాబోయే తరాలకు ఆదర్శనీయమైనదని ఆయన తెలిపారు. సీతారాముల ఆశీస్సులు ప్రజలకు ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవనం సాగించేలా దీవించాలని సీతారామచంద్రమూర్తులను ప్రార్థించనున్నట్టు ఆయన తెలిపారు. గ్రామ ప్రజలంతా సుఖ,సంతోషాలతో శ్రీరామనవమి జరుపుకోవాలని కోరారు.

# అరైవ్-అలైవ్ ద్వారా విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై చైతన్యం






● **లైసెన్స్ లేకుండా డ్రైవింగ్, నిర్లక్ష్యం ప్రాణాలకు ముప్పు, సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలి: జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీస్**

**మిడ్జిల్, మార్చి26, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):** మహబూబ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిరుమల హిల్స్ ప్రాంతంలో గల రిషి జూనియర్ కళాశాలలో Arrive Alive కార్యక్రమం భాగంగా రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపిఎస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ వినియోగం, ట్రిబుల్ రైడింగ్ నివారణ, ఓవర్ స్పీడ్ తగ్గించడం, రాష్ డ్రైవింగ్ చేయకపోవడం, ఆపోజిట్ డైరెక్షన్‌లో ప్రయాణం చేయకూడదని సూచించారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి అలవాట్లు ప్రమాదాలకు దారి తీస్తాయని హెచ్చరించారు.అలాగే డిఫెన్సివ్ డ్రైవింగ్ ప్రాముఖ్యతను వివరించి, ఇతరుల తప్పిదాలను ముందుగానే అంచనా వేసి జాగ్రత్తగా వాహనం నడపడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ (PPT) ద్వారా ఇటీవల మహబూబ్‌నగర్ టౌన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదాల వల్ల జరిగిన అనర్థాలను విద్యార్థులకు చూపించారు. నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల కలిగే తీవ్ర పరిణామాలను వివరించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం వల్ల కేవలం మీకే కాకుండా ఇతరులకు కూడా ప్రమాదం కలుగుతుందని తెలిపారు. మైనర్ డ్రైవింగ్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని, తల్లిదండ్రులు కూడా శిక్షకు గురయ్యే అవకాశం ఉన్నదని స్పష్టం చేశారు. అదే విధంగా సోషల్ మీడియా వినియోగంపై కూడా విద్యార్థులకు సూచనలు చేస్తూ, గుర్తు తెలియని వ్యక్తులతో చాటింగ్ చేయకూడదని, వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంపకూడదని హెచ్చరించారు. ముఖ్యంగా అమ్మాయిలు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి చర్యలు సైబర్ నేరాలకు దారి తీసే అవకాశం ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాబృందం ద్వారా రోడ్డు భద్రతపై సందేశాత్మక ప్రదర్శనలు నిర్వహించగా, సుమారు 600 మంది విద్యార్థులు పాల్గొని అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గాంధీ నాయక్, రూరల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, IT కోర్ టీం SI రవి, రిషి విద్యాలయ డైరెక్టర్ వెంకయ్య, కళాశాల ఛైర్పర్సన్ శ్రీమతి చంద్రకళా, కళాశాల డీన్ భూపాల్ రెడ్డి, కళాబృందం సభ్యులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ ప్రజల భద్రత మా బాధ్యత"

# పెండింగ్ పనులపై నవజీవన్ రెడ్డి సమీక్ష

- త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశం
- హయత్ నగర్‌లో భూగర్భ డ్రైనేజ్, నీటి పైప్‌లైన్ పనులపై దృష్టి
- ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులు పూర్తి చేయాలి: నవజీవన్ రెడ్డి



**ఎల్.బి.నగర్, మార్చి26 (నేటి దర్శిని):** హయత్ నగర్ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూగర్భ డ్రైనేజ్ ట్రంక్ లైన్ మరియు మంచినీటి పైప్‌లైన్ పనుల పురోగతిని మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సమీక్షించారు. ఉమ్మడి హయత్ నగర్ డివిజన్‌లోని లక్ష్మి ప్రియా కాలనీ, దుర్గా నగర్, పీ ఉ టీ కాలనీ, గాయత్రీ నగర్, సామనగర్ నుండి ఓల్డ్ నేషనల్ హైవే వరకు కొనసాగుతున్న పనులపై ఆయన జలమండలి కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జలమండలి డీజీఎం నాగరాజ్, మేనేజర్ ప్రియాంకలను కలిసి పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా, పదవిలో ఉన్నా లేకపోయినా హయత్ నగర్ డివిజన్ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని నవజీవన్ రెడ్డి స్పష్టం చేశారు.



# క్రీడలో గెలుపొందిన విద్యార్థులను అభినందించిన కే ఎం పీ హెల్పింగ్ హాండ్స్






**కొండ మల్లేపల్లి, మార్చి 26 ( నేటి దర్శిని);**
తెలంగాణ సోలిడార్ బదిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు గుజరాత్ రాష్ట్రంలోని అమ్మదాబాదులో ఇటీవల నిర్వహించిన జాతీయస్థాయి క్రీడలలో పాల్గొని పథకాలు సాధించారు. ఆల్ ఇండియా స్పోర్ట్స్ కౌన్సిల్ ఆఫ్ ది డేఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పోటీలలో తెలంగాణ నుండి 19 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనగా సోలిడార్ తెలంగాణ బదిరిల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు 11 మంది విజయం సాధించారు. ఇందులో ఇద్దరు గోల్డ్ మెడల్ సాధించారు, ముగ్గురు సిల్వర్ మెడల్ సాధించారు, మరో ఆరుగురు బ్రౌన్ మెడల్ సాధించారు. ఐ రాజశేఖర్ హై జంపులో గోల్డ్ మెడల్,కె అజయ్ హేమర్ త్రో లో గోల్డ్ మెడల్, ఎం శివ ట్రిపుల్ జంపులో సిల్వర్ మెడల్, పి చిన్నారి హై జంప్ లో సిల్వర్ మెడల్, ఎన్ చందన హై జంప్లో సిల్వర్ మెడల్, ఎన్ జస్వంత్ లాంగ్ జంప్ లో బ్రౌన్ మెడల్, బి తేజస్విని హై జంబులో బ్రౌన్ మోడల్,ఎం సింధు హై జంబులో బ్రౌన్ మెడల్, ఎం పూజ జావలింత్రోలో బ్రౌన్ మెడల్, వి చరణ్ ట్రిపుల్ జంపులో బ్రౌన్ మెడల్,పి ఈశ్వర్ హై జంపులో బ్రౌన్ మెడల్, బి అక్కి హై జంప్ లో బ్రౌన్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా పథకాలు సాధించిన విద్యార్థులను కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు గురువారం పాఠశాలకు వెళ్లి విద్యార్థులను ఘనంగా సన్మానించారు. కృషి పట్టుదలతో పథకాలు సాధించడం అభినందనీయమని వారన్నారు. పాఠశాల క్రీడా విద్యార్థులకు కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు, ఇటీవల జాతీయస్థాయిలో ఆడేందుకుగాను 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు విద్యార్థులు కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కెఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు ఏరుకొండ రాము, కూన భానుచందర్, కొలనుపాక యుగేందర్, పొగాకు మల్లేష్ యాదవ్, బొడ్డుపల్లి మల్లేష్, అందుగుల ప్రవీణ్ ,రవి పాఠశాల నిర్వాహకులు సురేష్,చంద్రయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మిడ్జిల్ గ్రామప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన

● గ్రామ ఉపసర్పంచ్ మామిళ్ళ, మమత మన్యం



మిడ్జిల్ గ్రామ ఉపసర్పంచ్ మామిళ్ళ. మమత మన్యం

**మిడ్జిల్, మార్చి 26, (నేటి దర్శిని ప్రతినిధి):**
మిడ్జిల్ గ్రామప్రజలకు గ్రామ సర్పంచ్ కు, మండల అధికారులకు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు, నా తోటి వార్డు నెంబర్లకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో ప్రజలంతా శ్రీరామ నవమిని భక్తి,శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. నవమి రోజున ప్రతి ఏటా వైభవోపేతంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించుకుంటారని అన్నారు. లోక కళ్యాణం కోసం ఎన్నోత్యాగాలను కోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనదని,రాబోయే తరాలకు ఆదర్శనీయమైనదని ఆయన తెలిపారు. సీతారాముల ఆశీస్సులు ప్రజలకు ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవనం సాగించేలా దీవించాలని సీతారామచంద్రమూర్తులను ప్రార్థించనున్నట్టు ఆయన తెలిపారు. గ్రామ ప్రజలంతా సుఖ,సంతోషాలతో శ్రీరామనవమి జరుపుకోవాలని కోరారు.

## దేవరకొండ బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నూనె సురేష్ ఏకగ్రీవంగా ఎన్నిక



**దేవరకొండ,మార్చి 26( నేటి దర్శిని):**
దేవరకొండ కోర్టు,బార్ అసోసియేషన్ కు జరిగిన ఎన్నికల్లో నూనె సురేష్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దేవరకొండ మండలం తూర్పుపల్లి గ్రామానికి చెందిన అడ్వకేట్ నూనె సురేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ..తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సీనియర్, జూనియర్, మహిళ న్యాయవాదులందరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. దేవరకొండ బార్ అభివృద్ధికి , న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు .న్యాయవాదుల సమస్యలు పరిష్కారం కోసం, వారి హక్కుల పరిరక్షణ కోసం బార్ అసోసియేషన్ కీలక పాత్ర పోషిస్తుంది అని ఆయన అభిప్రాయపడ్డారు.

## శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేసిన

● బిఆర్ఎస్ నాయకులు గంజి.కృష్ణ

**మిడ్జిల్ ,మార్చి26(నేటి దర్శిని ప్రతినిధి);**
శ్రీరామనవమి పండగను పురస్కరించుకొని మిడ్జిల్ మండల ప్రజలకు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులకు బిఆర్ఎస్ కార్యకర్తలకు గంజి.కృష్ణ శుభాకాంక్షలను తెలియజేశారు. శ్రీరాముని చరిత్ర ఆచరణీయకం ఆదర్శం అని శ్రీరామనవమి వేడుకలను అందరూ సుఖ సంతోషాలతోని ఆనందంగా జరుపుకోవాలని గంజి కృష్ణ అన్నారు.



బిఆర్ఎస్ నాయకులు గంజి. కృష్ణ

## ఆమనగల్ మునిసిపాలిటీ పట్టణ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు...

● మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, ఆమనగల్లు మాజీ సర్పంచ్ గుర్రం. కేశవులు....



**ఆమనగల్, మార్చి26(నేటి దర్శిని ప్రతినిధి);**
శ్రీరామనవమి పండగను పురస్కరించుకొని ఆమనగల్ మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు ఆమనగల్ మున్సిపాలిటీ పట్టణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా గుర్రం కేశవులు మాట్లాడుతూ.... ధర్మానికి ప్రతిరూపం ఆదర్శ పురుషుడు అయిన శ్రీరామచంద్రుని శ్రీరామనవమి అంటేనే మనందరికీ ఎంతో పవిత్రమైన రోజు, రామరాజ్యం అంటేనే సంక్షేమ పాలనకు నిదర్శనం అనగారిన వర్గాల పట్ల శ్రీరాముడు చూపిన ప్రేమాభిమానాలు మనందరికీ స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం మన సంస్కృతిలో భాగం, సీతారాముల కళ్యాణ మహోత్సవం లోక కళ్యాణానికి దారితీస్తుందని, ఆ దైవ ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. సమాజంలో శాంతి సౌభ్రాతృత్వం వర్ధిల్లాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని శ్రీరామచంద్రుని వేడుకుంటున్నట్లు గుర్రం కేశవులు అన్నారు.






## కర్మన్ఘాట్లో 'జోస్నా జ్యూస్ అడ్డా' ప్రారంభం






**కర్మన్ఘాట్, మార్చి26 (నేటి దర్శిని):**
కర్మన్ఘాట్ మెయిన్ రోడ్లో 'జోస్నా జ్యూస్ అడ్డా'ను ఘనంగా ప్రారంభించారు. రాఘవేంద్ర హోటల్ పక్కన ఏర్పాటు చేసిన ఈ జ్యూస్ సెంటర్ను టీపీసీసీ అధికార ప్రతినిధి దరిపల్లి రాజ శేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజకీయ సహచరులు శ్రీధర్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దరిపల్లి రాజ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, వేసవి కాలంలో ప్రజలకు తాజా మరియు ఆరోగ్యకరమైన పానీయాలు అందించడం ఒక మంచి సేవ అని పేర్కొన్నారు. జ్యూస్ అడ్డా యాజమాన్యానికి ఆయన అభినందనలు తెలియజేశారు. జ్యూస్ అడ్డా ప్రొప్రైటర్ సుదర్శన్ మాట్లాడుతూ, వినియోగదారులకు నాణ్యమైన మరియు తాజా ఫలాలతో తయారుచేసిన జ్యూస్ అందించడం తమ లక్ష్యమని తెలిపారు. శుభ్రత, రుచితో కూడిన సేవలను అందించడానికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.

## కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో సీతారాముల కళ్యాణానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



**కర్మన్‌ఘాట్, మార్చి26 (నేటి దర్శిని):**
శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో నిర్వహించనున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే శ్రీ సుధీర్ రెడ్డిని ఆలయ అధికారులు ఆహ్వానించారు. దేవాలయంలో సాంప్రదాయంగా కొనసాగుతున్న ఆనవాయితీ ప్రకారం కళ్యాణోత్సవంలో భాగంగా ఎమ్మెల్యే తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించే కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో దేవాలయ ఈవో శ్రీమతి లావణ్య అధికారిక ఆహ్వాన పత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయం మాజీ ధర్మకర్త ఛాతిరి మధు సాగర్ పాల్గొన్నారు. వేద పండితులు చంద్రకాంత్ శర్మ, ముత్యాల శర్మ వేద ఆశీర్వచనాలు అందించి కార్యక్రమాన్ని శుభప్రదంగా నిర్వహించారు.

## సాయిబాబా విగ్రహ ప్రతిష్టకు 22 ఏళ్లు

- అన్నదానం చేసిన బ్యాంక్ ఆఫ్ జిరాక్స్ ఓనర్ జనార్ధన్ రెడ్డి



**తార్నాక, మార్చి26 (నేటి దర్శిని):**
తార్నాక చౌరస్తాలో ఆధ్యాత్మిక వాతావరణం అలుముకుంది. స్థానిక గణపతి ఆలయంలో సాయిబాబా విగ్రహ ప్రతిష్టకు 22 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ ఆఫ్ జిరాక్స్ ఓనర్ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయంలో భక్తుల రద్దీ కనిపించింది. సాయిబాబాకు మాజీ కార్పొరేటర్ ఎం.ఆర్. శ్రీనివాసరావు భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. తరువాత నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ, సాయిబాబా విగ్రహ ప్రతిష్ట జరిగిన రోజు ప్రతి సంవత్సరం ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతున్నట్లు తెలిపారు. భక్తుల సహకారంతో ఈ కార్యక్రమాలు విజయవంతంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని భక్తిశ్రద్ధలతో సేవా కార్యక్రమాల్లో భాగమయ్యారు.

## చింతపల్లి పోలీసుల సేవలకు ప్రశంసలు

- పోగొట్టుకున్న 10 సెల్‌ఫోన్లు బాధితులకు అప్పగింత



**చింతపల్లి, మార్చి 26 నేటి దర్శిని ప్రతినిధి :**
చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను గుర్తించి బాధితులకు తిరిగి అందజేసిన ఘటన స్థానికంగా ప్రశంసలు పొందుతోంది. మాడ్గుల మండలం నల్లాచెరువు గ్రామానికి చెందిన కట్ట బాలామణి, దేవుల తండాకు చెందిన వాడిత్య కళ్యాణ్, చింతపల్లి నివాసి ఎర్ర కిరణ్, కొండమల్లేపల్లి మండలం నివాసి నూతనగంటి తిరుమలయ్య, చింతపల్లి నివాసి ఎర్ర రాజు, దేవుల తండాకు చెందిన వంకూడవత్ కమల, చింతపల్లి గ్రామానికి చెందిన చింతకాయల ఆంజనేయులు, దేవరకొండకు చెందిన చిలుకూరి రాజేష్, మహబూబ్‌నగర్ జిల్లా చందాపూర్‌కు చెందిన దేవిరెడ్డి శైలజ, అలాగే చింతపల్లి నివాసి యాచారపు ఆంజనేయులు తమ సెల్‌ఫోన్లు పోగొట్టుకున్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులపై స్పందించిన పోలీసులు ఎస్సై ముత్యాల రామ్మూర్తి సీఈఐఆర్ (CEIR) పోర్టల్ సహాయంతో సెల్‌ఫోన్లను ట్రేస్ చేసి, వాటిని స్వాధీనం చేసుకుని ఒకేసారి 10 మంది బాధితులకు తిరిగి అప్పగించారు. సెల్‌ఫోన్లు తిరిగి పొందిన బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు.



## సీతారాముల కళ్యాణానికి ఘనంగా ఏర్పాట్లు

- ముస్తాబైన ఆలయం





**మిడ్జిల్,మార్చి 26, (నేటి దర్శిని ప్రతినిధి ):**
మిడ్జిల్ మండల కేంద్రంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ నుండి గురువారం సాయంత్రం వేళలో శోభాయాత్ర ఘనంగా నిర్వహించ జరిగింది.. దేవాలయ ఆవరణలో సీతారాముల కళ్యానానికి నిర్వాహకులు ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఈ నెల 27న నిర్వహించే సీతారాముల కళ్యాణం కోసం రామాలయాన్ని ముస్తాబుగా అలంకరించారు. ఉదయం 10 గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల మంత్రోచ్చారణ లతో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల కళ్యాణాన్ని కనులారా వీక్షించి సీతారాముల ఆశీస్సులు పొందాలని కోరారు. కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేసిన

- మిడ్జిల్ వార్డు సభ్యులు పి.సరిత కృష్ణ



వార్డు సభ్యురాలు పీ. సరిత కృష్ణ

**మిడ్జిల్,మార్చి26(నేటి దర్శిని ప్రతినిధి);**
శ్రీరామనవమి పండగను పురస్కరించుకొని మిడ్జిల్ మండల ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు, కాంగ్రెస్ కార్యకర్తలకు పి. సరిత కృష్ణ శుభాకాంక్షలను తెలియజేశారు. శ్రీరాముని చరిత్ర ఆచరణీయకం ఆదర్శం అని శ్రీరామనవమి వేడుకలను అందరూ సుఖ సంతోషాలతోని ఆనందంగా జరుపుకోవాలని పి.సరిత కృష్ణ అన్నారు.

## ఆలయాలు ముస్తాబు



**ఆమనగల్లు, మార్చి 26 (నేటి దర్శిని):**
శ్రీ రామనవమిని పురస్కరించుకుని నిర్వహించే సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ఆలయాలు ముస్తాబవుతున్నాయి. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఆమనగల్లు పట్టణంలోని హనుమాన్, శ్రీ భక్తమార్కండేయస్వామి, పట్టణ సమీపంలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి, అయ్యసాగరంలోని రామాలయంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య దేవతామూర్తుల పెళ్లి జరపనున్నారు. స్వామివారి కళ్యాణోత్సవానికి భక్తుల తరలిరావాలని నిర్వాహకులు కోరారు.




# విశ్వకర్మ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలి

- అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పలువురు వక్తలు
- ఏఐవిఎఫ్ అంబర్పేట డివిజన్ అధ్యక్షురాలు కందోజు స్వాతిని సత్కరించిన స్రవంతి
- మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న శ్రీ విరాట్ విశ్వకర్మ ఉమెన్ యూత్ ఫెడరేషన్ సభ్యులు



**హైదరాబాద్, మార్చి 26 (నేటి దర్శిని):** విశ్వకర్మ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు రాజకీయ రంగంలో కూడా ఒక విశిష్ట స్థానాన్ని సంపాదించాలని వారు పిలుపునిచ్చారు. నరేంద్ర నగర్ కమ్యూనిటీ హాల్ లో గురువారం ఆల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వకర్మ ఉమెన్ యూత్ ఫెడరేషన్(ఏఐవిఎఫ్) అంబర్పేట డివిజన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ సతీమణి స్రవంతి, సీనియర్ జర్నలిస్టు జూలూరు పుండరీ చారి, ఏఐవిఎఫ్ జాతీయ వ్యవస్థాపకులు జైన్ విశ్వకర్మ, జనసేన పార్టీ రాష్ట్ర నాయకుడు సురేష్ రెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు. మహిళా సాధికారికతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. రాజకీయంగా విశ్వకర్మ మహిళలు అభివృద్ధి సాధించాలని వచ్చే జిహెచ్ఎంసి ఎన్నికల్లో అంబర్పేట నియోజకవర్గంలో ఒక్క డివిజన్లోనైనా పోటీ చేసి విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు. విశ్వకర్మ మహిళలు చట్ట సభల్లో ప్రవేశించి విశ్వకర్మ ఖ్యాతిని నల దిశలో చాటి చెప్పాలని వారు కోరారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. వివిధ పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు ఏఐవిఎఫ్ అంబర్పేట డివిజన్ అధ్యక్షురాలు కందోజు స్వాతిని శాలువతో ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో ఉమెన్ వింగ్ ప్రధాన కార్యదర్శి అరునాజి రోజా, ఉపాధ్యక్షురాలు కందోజు రేఖ, కంచి రాదా, సంయుక్త కార్యదర్శి భైరోజు స్రవంతి, సలహాదారులు తూపుకుల లక్ష్మీదేవి, సభ్యులు వి.రమాదేవి, బి.మాధవి, స్వప్న, వరలక్ష్మి, రజిని, వాణి, శ్రీలక్ష్మి, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పై వాహనదారులు అవగాహన కలిగి ఉండాలి: సిఐ

- ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలి
- ట్రాఫిక్ సిఐ బి రాజేశ్వర్ రావు



**(నేటి దర్శిని)/గోదావరిఖని: మార్చి26** రహదారి భద్రతా, నియమాలు పాటించుట 3వ దశ, రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 25నుండి 31వరకు జరుగు అవగాహన సదస్సులలో భాగంగా రామగుండం కమిషనరేట్ పరిధిలో రహదారి భద్రతను పెంపొందించడానికి, గురువారం గోదావరిఖని లక్ష్మీ నగర్ లోని వ్యాపార కేంద్రంలో రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.. వాహనం నడిపేటప్పుడు ఓవర్ టెక్ చేసేటప్పుడు రైట్ సైడ్ నుంచి మాత్రమే ఓవర్టేక్ చేయాలన్నారు. వాహనాలు పార్కింగ్ చేసే సమయంలో ఇతర వాహనదారులకు ఇబ్బంది లేకుండా పార్కింగ్ చేయాలని లక్ష్మీ నగర్ లోని వర్తక వ్యాపారులకు ప్రజలకు సూచించారు. వాహనాలకు సంబంధించిన డాక్యుమెంట్లు ఉంచుకోవాలని, మద్యం తాగి వాహనం నడపరాదని ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు జి హరిశేఖర్, రామరాజు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# మేడిపల్లిలో ఆధ్యాత్మిక శోభ వైభవంగా స్వామి వారి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు



**(నేటి దర్శిని):కోరుట్ల మార్చి 26:** నేటి శ్రీరామ నవమి వేడుక లకు మేడిపల్లి గ్రామం స ర్వం సిద్ధమైంది. గురువారం ఉదయం గ్రామంలోని ఉత్స వ విగ్రహాలను అత్యంత వై భవంగా,మంగళవాయిద్యాల నడుమ శ్రీ రామలింగేశ్వ ర స్వామి ఆలయానికి ఊరే గింపుగా తరలించారు.భక్తు లు జై శ్రీరామ్ నినాదాలతో గ్రామ పురవీధుల గుండా సాగిన ఈ ఊరేగింపులో భ క్తులు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు. మహిళలు మంగళ హారతులతో స్వామివారికి స్వాగతం పలకగా, ఆంజనే య స్వామి మాల వేసుకు న్న భక్తులు సందడి చేశారు. "జై శ్రీరామ్" అనే నినాదాల తో మేడిపల్లి వీధులన్నీ మా రుమోగిపోయాయి. గ్రామం నుండి ఆలయం వరకు సాగి న ఈ శోభాయాత్ర ఆద్యం తం ఆధ్యాత్మిక వాతావర ణంలో సాగింది. రామలింగే శ్వర స్వామి ఆలయానికి చే రుకున్న ఉత్సవ విగ్రహాలకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.నేడు ఉద యం ఆలయ ప్రాంగణంలో సీతారాముల కళ్యాణ మ హోత్సవం కన్నుల పండువ గా జరగనుంది. ఈ జాతర కోసం ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశా రు. భక్తులకు ఎటువంటి ఇ బ్బందులు కలగకుండా త్రా గునీరు, అన్నప్రసాదం, నీడ వంటి సౌకర్యాలను కల్పిం చారు."ప్రతి ఏటా నిర్వహిం చే ఈ జాతర గ్రామానికి ఒక పెద్ద పండుగ. స్వామివారిని ఊరేగింపుగా ఆలయానికి తీసుకువెళ్లడంతో ఉత్సవ సంబరాలు అధికారికంగా మొదలయ్యాయి. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ మ రియు వార్డు సభ్యులు, గ్రా మ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# ఆరోగ్య లక్ష్మీ పథకాన్ని అందరూ వినియోగించుకోవాలి



**(నేటి దర్శిని):కోరుట్ల మార్చి 26:** మెట్ పల్లి 6వ అంగన్వాడి కేంద్రంలో సీమంతం కార్యక్ర మం నిర్వహించబడింది. 25వ వార్డు కౌన్సిలర్ ఆశ్రా ఫర్వీన్ జావేద్ సీమంతం కా ర్యక్రమంలో పాల్గొని గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు సన్మా నాలు అందజేశారు. ఆరోగ్య లక్ష్మి పథకాన్ని అందరూ వినియోగించుకోవాలని, రో జుకు ఒకపూట భోజనం అంగన్వాడి కేంద్రంలోనే చే యాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆశ్రా ఫర్వీన్ జావేద్, సిహెచ్ ప్రతిభ సూపర్వైజర్, యం పద్మ అంగన్వాడి టీచర్ పా ల్గొన్నారు.గర్భిణీలు, బాలిం తలు మరియు పిల్లలు కూ డా హాజరయ్యారు.

# చెన్నూర్ గాంధీ చౌక్‌లో చలి వేంద్రం ప్రారంభం



**(నేటి దర్శిని),చెన్నూర్, మార్చి 26** మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోనీ గాంధీ చౌక్ వద్ద వేసవిలో ప్రజలకు చల్లని తాగునీటి సదుపాయం. గాంధీ చౌక్ వద్ద డీసీపీ భాస్కర్,ఏసీపీ వెంకటేశ్వరులు సమక్షంలో చెన్నూర్ పట్టణ పోలీసులు "చలి వేంద్రం "ను ప్రారంభించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని చుట్టు ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో చెన్నూర్ పట్టణ ఎస్ ఐ లు శ్యాంపటేల్, సుబ్బారావు, చెన్నూర్ పట్టణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

Published and Owned By Katta Hima Pavani Published at H.No:4-8-301/34SP, Sathya Nagar Colony, Hayath Nagar, Ranga Reddy, Telangana-501505. Printed at Smilys Online 6-7-48, Vanasthalipuram Shopping Complex, Ranga Reddy District, Telangana-500070, Editor: Katta Hima Pavani, RNI NO: TGTEL/25/A0471, Phone: 94920 33365